# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్ ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 17-09-2026 నుండి 23-09-2026

**గత మూడు రోజులుగా వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణలో పాక్షికంగా మేఘావృత వాతావరణం నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షపాతం నమోదైంది. గత మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్ కాగా, కనిష్ఠ ఉష్ణోగ్రత 23° డిగ్రీల సెల్సియస్ గా నమోదైంది.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

రాబోయే ఐదు రోజుల పాటు తెలంగాణలో పాక్షికంగా మేఘావృత వాతావరణం కొనసాగుతుందని అంచనా. కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

- సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు - **28 - 30°C**
- సగటు కనిష్ట ఉష్ణోగ్రతలు - **22 - 24°C**

**మొదటి రోజు (17/09/2026 08:30 గంటల నుండి 18/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు (18/09/2026 08:30 గంటల నుండి 19/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు (19/09/2026 08:30 గంటల నుండి 20/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (20/09/2026 08:30 గంటల నుండి 21/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**ఐదవ రోజు (21/09/2026 08:30 గంటల నుండి 22/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

కూరగాయలు

- నిరంతర తడి వాతావరణం వల్ల ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు, ఫైటోఫ్తోరా తెగులు, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు మరియు పండ్ల కుళ్లు పెరిగే అవకాశం ఉంది. పంటలను క్రమం తప్పకుండా పరిశీలించి, వర్షాలు లేని సమయంలో నివారణ చర్యలు చేపట్టాలి. ఆల్టర్నేరియా మరియు ఫైటోఫ్తోరా తెగుళ్ల నివారణకు మాంకోజెబ్ లేదా మెటలాక్సిల్ + మాంకోజెబ్ @ 2.5 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- మిరప
  - ➢ వాతావరణ సూచనల మేరకు, నల్ల తామర పురుగుల ఉనికిని పర్యవేక్షించడానికి, ఎకరానికి 8-10 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, స్పైనోసాడ్ 45% SC @ 0.3 మి.లీ./లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - ➢ తెల్లదోమ ఉనికిని పర్యవేక్షించడానికి, ఎకరానికి 8-10 పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి. దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, థయామెథాక్సామ్ @ 0.3 గ్రా/లీ.లేదా స్పైనెటోరం 11.7% SC @ 0.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పండ్లు

- ➢ మామిడి
  - ➢ ఆకు గూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - ➢ కొత్తగా చిగురించిన ఆకుల పై పక్షి కన్ను తెగులు గమనిస్తే, కార్బెండిజమ్ మందును 1 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
  - ➢ వర్షం పడే సమయంలో పురుగు మందులు పిచికారీ చేయకూడదు.
- జామ
  - ➢ టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు ల్యామ్డాసైహాలోత్రిన్ @ 0.5 - 1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
  - ➢ వర్షం తగ్గిన తర్వాత, 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి చెట్టుపాదులో 500 గ్రాముల యూరియా మరియు 400 గ్రాముల పొటాష్ (MOP) వేయాలి.
- నిమ్మ మరియు బత్తాయి
  - ➢ నిమ్మ మరియు బత్తాయి తోటలలో, వర్ష సూచన దృష్ట్యా, చెట్ల పాదుల నుండి అదనపు నీటిని బయటకు పంపడానికి తగిన నీటి పారుదల కాలువలను ఏర్పాటుచేయాలి.

- వర్షం తగ్గిన తర్వాత, నిమ్మతోటలలో గజ్జితెగులు సోకకుండా, ముందు జాగ్రత్తగా కాపర్ఆక్సిక్లోరైడ్ 50 WP @ 3 గ్రా/లీ.నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

- నేరేడు - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు

  - సెప్టెంబర్ రెండవ పక్షంలో పసుపు బూస్టర్ (పసుపు కోసం సూక్ష్మపోషక మిశ్రమం) @ 5 గ్రా./లీటర్ నీటికి ఉండే విధంగా ఆకులపై పిచికారీ చేయడం వల్ల పసుపు దిగుబడి పెరుగుతుంది.
  - పసుపు పంటలో 1–2% ఆకుమచ్చ లేదా ఆకుమచ్చ తెగులు కనిపించిన వెంటనే కార్బెండజిమ్ + మాంకోజెబ్ లేదా అజాక్సిస్ట్రోబిన్ + టెబుకోనజోల్ 2 గ్రా./లీటర్ లేదా (ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ + టెబుకోనజోల్ @ 1 గ్రా./లీటర్) నీటికి ఉండే విధంగా ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ఆకులపై పిచికారీ చేయాలి.
  - దుంపలకు దుంప ఈగ దాడిని నియంత్రించడానికి ప్రొఫినోఫోస్ లేదా డైమెథోయేట్ @ 1 మి.లీ./లీటర్ నీటికి ఉండే విధంగా డ్రెంచింగ్ లేదా డ్రిప్ ద్వారా ఇవ్వాలి. కార్బోఫ్యూరాన్ గ్రాన్యూల్స్ @ 5–10 కిలోలు/ఎకరానికి వేయడం ద్వారా కూడా దీనిని నియంత్రించవచ్చును.

- అల్లం

  - అల్లం పంటలో 1 నుండి 2 శాతం ఆకుమచ్చ లేదా తాటాకు మచ్చ తెగులు కనిపించిన వెంటనే కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2.0 గ్రా./లీటర్ లేదా అజోక్సీస్ట్రోబిన్ + టెబ్యుకోనజోల్ @ 2.0 గ్రా./లీటర్ లేదా ట్రైఫ్లోక్సిస్ట్రోబి + టెబ్యుకోనజోల్ @ 1.0 గ్రా./లీటర్ ఉండే విధంగా ఆకుల మీద పిచికారీ చేసుకోవాలి.
  - స్టిక్కర్ లేదా సబ్బు ద్రావణాన్ని మందుతో కలిపి పిచికారీ చేయడం ద్వారా తెగులు మందు ఆకుల మీద జారిపోకుండా ఉండి, సమర్థవంతంగా పనిచేస్తుంది.
  - అల్లంలో దుంప ఈగ వలన చాలా నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. దీనిని నివారించేందుకు ప్రొఫినోఫోస్ లేదా డైమిథోయేట్ @ 1.0 మి.లీ./లీటర్ నీటికి ఉండే విధంగా మొక్క దగ్గర పోయడం లేదా డ్రిప్ ద్వారా అందించాలి. అదేవిధంగా, కార్బోఫ్యూరాన్ గుళికలను 5–10 కిలోలు/ఎకరానికి ఉండే విధంగా చల్లుకోవాలి.

- ఆయిల్ పామ్
    - ఆయిల్ పామ్ తోటల్లో నీరు నిల్వఉండకుండా సరైన కాల్వలను ఏర్పాటు చేయాలి.
    - కొమ్ము పురుగు ఉనికిని పర్యవేక్షించడానికి ఎకరానికి 1లింగాకర్షక బుట్టను ఏర్పాటు చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, ల్యామ్డా సైహలోథ్రిన్ @ 1 మి.లీ./లీ నీటికి కలిపి, ప్రధానంగా మొవ్వు భాగంలో పిచికారీ చేయాలి. వర్షం పడే సమయంలో పురుగు మందులు పిచికారీ చేయకూడదు.

పూలు

- గులాబీ - అధిక తేమ మరియు అడపాదడపా కురిసే వర్షాల వల్ల గులాబీలో బ్లాక్ స్పాట్ తెగులు పెరిగే అవకాశం ఉంది. తెగులు సోకిన ఆకులను తొలగించి, గాలి ప్రసరణ మెరుగుపరచాలి. వర్షాలు లేని సమయంలో క్లోరోథలోనిల్ 75 WP @ 2 గ్రా./లీటరు లేదా టెబుకోనజోల్ 25.9 EC @ 1 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.